# అడ్డెకు ఫుట్‌పాత్‌లు..!

- పోలీసుల బంధువుల వ్యాపారాలకు స్థావరంగా కేపీహెచ్‌బీ రోడ్లు
- ట్రాఫిక్ బదులు 'మామూలు' డ్యూటీ!
- ఉన్నతాధికారుల దర్యాప్తునకు డిమాండ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో వీధి వ్యాపారం చేయాలనుకుంటున్నారా.. అయితే మీరు అధికారుల వద్దకు తిరగాల్సిన పని లేదు. కేవలం ట్రాఫిక్ పోలీసులను కలిస్తే సరిపోతుంది. అవును మీరు విన్నది నిజమే! ట్రాఫిక్ పోలీసులకు నెలానెలా మామూళ్లు ఇస్తే సరిపోతుంది. లేదంటే మీ బండి లిఫ్ట్ చేయడం ఖాయం. దీంతో వ్యాపారులు నెలనెలా పోలీసులకు మామూళ్లు అప్పగిస్తున్నారు. ఈ వ్యాపారుల్లో సింహభాగం పోలీస్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులవే కావడం గమనార్హం. వ్యాపారం చేసేది పోలీస్ కుటుంబ సభ్యులు కాకపోయినా.. ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేయించేది మాత్రం వారేనని స్థానికులు చెబుతున్నారు. కేపీహెచ్‌బీ పోలీసులు కూడా ట్రాఫిక్ బదులు మామూళ్ల డ్యూటీలో బిజీగా ఉన్నట్లు సమాచారం. సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేస్తే కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల బాగోతం బయటకు వస్తుందని స్థానికులు ముచ్చటించుకుంటున్నారు.



రెమెడీ హాస్పిటల్ నుంచి జేఎన్‌టీయూ వైపు ఫుట్‌పాత్‌పై పంక్చర్ దుకాణాలు, టిఫిన్ సెంటర్లు

### ప్రాంతాన్ని బట్టి రేటు...

కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి కాలనీలో ట్రాఫిక్ కష్టాలు పెరిగిపోతున్నా.. వాటికి పరిష్కారం కనిపించడం లేదు. కారణం ఒక్కటే.. సర్వీస్ రోడ్లు, ఫుట్‌పాత్‌లు పోలీసు కుటుంబసభ్యులు, బంధువులు, పరిచయస్తుల వ్యాపారాలతో నిండిపోవడం. అక్కడ వ్యాపారం కొనసాగించాలంటే పోలీసులు అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వారి అనుమతి లేకుండా ఏ ఒక్కరూ వ్యాపారం చేసే పరిస్థితి లేదంటే ఆ ప్రాంతంలో పోలీసుల అరాచకం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్వీస్ రోడ్లపై పండ్ల బండ్లు, టిఫిన్ సెంటర్లు, పంక్చర్ షాపులు, చాయ్ స్టాళ్లు ఏవైనా సరే పోలీసులకు కప్పం కట్టాల్సిందే. లేదంటే మరుసటి రోజు ట్రాఫిక్ పీఎస్‌కు తరలించడం ఖాయం. తోపుడు బండి వారే నెలకు రూ.5వేల వరకు ఇస్తున్నట్టు సమాచారం. ఇక కాస్త పెద్ద వ్యాపారం చేసే వారైతే రూ.15-20వేలు మామూలు కడుతున్నట్టు చర్చ జరుగుతుంది. ఇది అంతటా ఒకేలా ఉండదని, వ్యాపారం చేసే స్థలాన్ని బట్టి మామూళ్లలో వ్యత్యాసం ఉంటుందని వ్యాపారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇక ఫిక్స్‌డ్ వ్యాపారం చేసుకునే వారికి మరో ధర ఉంటుందంటున్నారు. దీన్ని బట్టి కేపీహెచ్‌బీలో ట్రాఫిక్ పోలీసుల దందా ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

### సామాన్యులకే చలాన్లు..?

ఒకప్పుడు ట్రాఫిక్ నియంత్రణలో పేరున్న కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడు చలాన్లకే పరిమితమయ్యారని స్థానికులు విమర్శిస్తున్నారు. లారీలకు, ఆటోలకు, కార్లకు చలాన్లు వేస్తున్నారు కానీ, రోడ్డును ఆక్రమించిన వ్యాపారాలపై మాత్రం కళ్ళు మూస్తున్నారు. ముఖ్యంగా జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ మార్గంలోని కూకట్‌పల్లి రైతుబజార్ వద్ద మాత్రం సామాన్యులు వాహనం నిలిపితే చాలు పోలీసులు చలాన్ వేయడం పక్కా. రైతుబజార్‌కు వచ్చే సామాన్యులపై జులుం ప్రదర్శిస్తున్న పోలీసులు రోడ్లపై వ్యాపారం చేసే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా జేఎన్‌టీయూ చౌరస్తా నుంచి శ్రీసాయినగర్ వరకు ఫుట్‌పాత్‌లపై నెలకు లక్షల్లో ఫుట్‌పాత్ వ్యాపారం జరుగుతోంది. పాదచారులు రాకపోకలు సాగించే పరిస్థితి లేదు. సాయినగర్‌కు రాకపోకలు సాగించేలా ఆక్రమణలు తొలగించాలని పోలీసులకు విన్నవించినా ఆలకించిన నాథుడే లేరు. మొత్తానికి ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్య వైఖరితో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కేపీహెచ్‌బీలో రోడ్డుపైనే తోపుడు బండ్ల వ్యాపారం

### మచ్చుకు కొన్ని ఉదాహరణలు..

- కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి అశోకా వన్‌మాల్ వరకు ఫుట్‌పాత్‌లో వాహనాల పార్కింగ్, రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 కమాన్ వరకు వీధి వ్యాపారాలతో జాతీయ రహదారి ఆక్రమణ.
- కేపీహెచ్‌బీ రెమెడీ హాస్పిటల్ నుంచి జేఎన్‌టీయూ చౌరస్తా వరకు ఫుట్‌పాత్‌పై టిఫిన్ సెంటర్లు, పంక్చర్ దుకాణాలు, టీ డబ్బాలు.
- కేపీహెచ్‌బీ ఎస్ఎస్ఎల్ మాల్‌కు ఎదురుగా ఉన్న ఐదోఫేజ్, నాలుగో ఫేజ్ నుంచి మూసాపేట్‌కు వెళ్లే రహదారి వెంట ఉన్న ఫుట్‌పాత్‌లపై శాశ్వతంగా నడుస్తున్న హోటళ్లు, కొబ్బరిబొండాల దుకాణాలు.
- కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్, నాలుగో ఫేజ్ సర్వీసు రోడ్లన్నీ పూల మొక్కలు, తోపుడు బండ్లు, పార్కింగ్ ప్రదేశాలకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి.



క్రిస్టియన్ శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

## శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. మంగళవారం డివిజన్‌లోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికలను పరిశీలించారు. శ్మశానవాటికల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓల్డుబోయినపల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రమేశ్, మేనేజర్ శివజ్యోతి, సూపర్‌వైజర్ గణేశ్, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, సుధాకర్, డా.సుధాకర్, క్రైస్తవ పెద్దలు జీవరత్నం, కవిత, జాన్‌విక్టర్, కరుణాకర్, అనిల్‌కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్

## హనుమాన్‌నగర్ అభివృద్ధికి కృషి

- బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హనుమాన్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ అన్నారు. జలమండలి మేనేజర్ యాదగిరి, స్ట్రీట్ లైట్స్ విభాగం డీఈ స్వప్నతో కలిసి మంగళవారం ఆయన హనుమాన్‌నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, ఓల్డుబోయినపల్లి డివిజన్ హనుమాన్‌నగర్‌లోని సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారమయ్యేలా చూస్తానని బస్తీ వాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి, బస్తీ వాసులు రాజు, మల్లేష్, శ్రీధర్, శిరీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్‌లోని స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక ఆలయం ప్రథమ వార్షికోత్సవాలు నేడు ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకలను బుధవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ప్రారంభించనున్నట్టు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.



రోడ్డు మరమ్మతులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

## గుంతల రోడ్డుకు మరమ్మతులు

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీ బస్టాప్ వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి సిబ్బందితో దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకుని మరమ్మతులు చేశామన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సభ్యులు

## భవానీపురం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చందానగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ భవానీపురం కాలనీ సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం జరిగింది. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా పర్వతారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్, ఉపాధ్యక్షుడిగా రాఘవులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాష్‌రావు, కోశాధికారిగా ఎంబీ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సామ శ్రీనివాస్, సలహాదారులుగా సుందరం, కృష్ణారెడ్డి, రఘునందన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకెళ్తానని ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు.

## కోఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభం

గచ్చిబౌలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచస్థాయి డిజిటల్ సేవలు, సొల్యూషన్‌లను అందించే సంస్థ కోఫోర్జ్ లిమిటెడ్ మంగళవారం కొత్తగూడలో అత్యాధునిక కో ఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించింది. ఇది సీఎస్ఆర్ కింద ప్రారంభించిన మూడవ గ్రంథాలయమని సంస్థ చీఫ్ బ్రాండ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ అనురాధా సెహగల్ తెలిపారు. 15,660 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లైబ్రరీలో 15000 కంటే ఎక్కువ పుస్తకాలు ఉంటాయని తెలిపారు. కథా సాహిత్యం, థ్రిల్లర్లు, ప్రయాణం, చిన్నారుల సాహిత్యం, స్వయం సహాయం, మేనేజ్‌మెంట్, ఆధ్యాత్మికత, ఆరోగ్యం, కవిత్వం, ఆత్మకథలు వంటి పలు విభాగాల్లో పుస్తకాలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి అమూల్యమైన వనరులు అని ఆమె అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుధీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న అనురాధా సెహగల్

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నేతలకు సూచించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ నేతలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని, రేవంత్‌రెడ్డి పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలను, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పార్టీ నేతలకు సూచించారు. నగరంలో చిన్న వర్షం పడిన రోడ్లపై వరద ఏరులై పారుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు తప్పా రెండేళ్లలో ఎక్కడ నూతన రోడ్డు వేయలేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ బలపరిచిన మాగంటి సునీతను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ నేతలతో ఎమ్మెల్యే కృష్ణారావు

## ఆ స్థలానికి ఏమైంది?

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్-4లో ఎల్ఐజీ వెంచర్-2 పక్కన ఉన్న టీజీహెచ్‌బీ 2,420 గజాల స్థలానికి ఏమైందనే చర్చ జోరుగా సాగుతుంది. కనీసం గజం రూ.2-2.5లక్షల వరకు పోతుందని అంచనాలు వేస్తే కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. "రెండు రోడ్లకు కార్నర్ బిట్టు. కమర్షియల్‌కు ఉపయోగపడుతుంది." అని అధికారులు గజం ధర రూ.లక్ష.. ఆపైన గజానికి రూ.2500 చొప్పున నిర్ణయించారు. ఈ ఏడాది జూలై 30న నిర్వహించిన ఈ-వేలంలో ఒక్క దరఖాస్తు రాలేదు. తాజాగా మంగళవారం నిర్వహించిన వేలంలో ఒక్కటే దరఖాస్తు రావడంతో దీన్ని ఆమోదించాలా? వద్దా? అనే మీమాంసలో హౌసింగ్ బోర్డు అధికారులు ఉన్నట్లు సమాచారం. కమర్షియల్ స్థలం అర ఎకరం ఉన్న దానికి కొనుగోలుదారులు ముందుకు రాకపోవడానికి గల కారణాలు ఏంటి? అని అధికారులు ఆలోచిస్తుంటే స్థానికులు మాత్రం ఆ స్థలానికి ఏమైనా దోషం ఉందా అని చర్చించుకుంటున్నారు. గజం రూ.1,02,500కు ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు తెలిసింది. దీన్ని క్యాన్సిల్ చేసి మళ్లీ వేలం నిర్వహిస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.



ఒకే ఒక్క దరఖాస్తు వచ్చిన స్థలం ఇదే

### నేడు కేపీహెచ్‌బీలో హౌసింగ్‌బోర్డు స్థలం వేలం

కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని టీజీహెచ్‌బీకి చెందిన 726 గజాల కమర్షియల్ స్థలాన్ని బుధవారం వేలం వేయనున్నట్టు హౌసింగ్ బోర్డు వెస్ట్రన్ ఇన్‌చార్జి ఈఈ అంకమరావు తెలిపారు. గజం కనీస ధర రూ.1.5లక్షలుగా నిర్ణయించినట్టు చెప్పారు. ఈ స్థలం చైతన్య ఫుడ్‌కోర్టు, వెనకాల ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ పార్కు ఉంది. నెక్సస్ మాల్ చౌరస్తాకు అతి సమీపంలో ఉండడంతో గజం ఎంత ధర పలుకుతుందోనని స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో వేసిన వేలంలో గజం రూ.2.98లక్షలు పలికిన విషయం తెలిసిందే. నేడు అది రూ.3లక్షలు క్రాస్ అవుతుందా? లేదా అన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది.

## ట్రాఫిక్ నియంత్రణకు కృషి: ఎమ్మెల్యే గాంధీ

- ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి విస్తరణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డుతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు ఆయన పాదయాత్ర చేశారు. రోడ్డు విస్తరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈలు శ్రావణి, నిఖిల్, విద్యుత్ అధికారులు డీఈ జనప్రియ, ఏడీఈలు ప్రసాద్, శ్యామ్, ఏఈ చైతన్య, ఏబీడీ డిప్యూటీ డైరెక్టర్ శివజ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులు

### వాల్మీకి జయంతి..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో బోయ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన జయంతిని పర్గత్ దివస్ అని కూడా పిలుస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళల్లో చైతన్యం పెంచేందుకే 'సప్త శక్తి సంఘం'

- విద్యాభారతి దక్షిణ భారత క్షేత్ర అధ్యక్షుడు డా.ఉమా మహేశ్వరరావు
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బ్రోచర్ ఆవిష్కరణ

పంజాగుట్ట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మహిళల్లో చైతన్యం పెంచే దిశగా 'సప్త శక్తి సంఘం' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు విద్యాభారతి దక్షిణ భారత క్షేత్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు తెలిపారు. సప్త శక్తి సంఘం ప్రారంభిస్తున్న సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా భారతి అఖిల భారత ప్రచార ప్రభారీ లింగం సుధాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనఘా వెంకటలక్ష్మితో కలిసి ఆయన బ్రోచర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. సప్త శక్తి సంఘం ద్వారా సుమారు 76 లక్షల మంది మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాణి దుర్గావతి జయంతి సందర్భంగా ఈనెల 5 నుంచి మొదలు పెట్టామని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 వరకు జరుపుతామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 24 వేల విద్యాభారతి విద్యాలయాలతో పాటు, రాష్ట్రంలోని 225 విద్యాలయాల్లో మాతృ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



'సప్త శక్తి సంఘం' బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉమామహేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, వెంకటలక్ష్మి తదితరులు

## నేడు ఆర్ఎస్ఎస్ సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఉత్సవాలను బుధవారం కేపీహెచ్‌బీ ఫేజ్-2లోని భువన విజయం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర బస్తీ ప్రముఖ్ మహేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, 1925లో డా.కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ వచ్చే విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు, ప్రగతినగర్ సంఘ్ చాలక్ తాడేపల్లి నాగేంద్ర కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అభిమానులు హాజరు కావచ్చని తెలిపారు.



గాయత్రీనగర్‌లో రోడ్డుపైనే పార్కింగ్ చేసిన కార్లు

## రోడ్లపైనే వాహనాల పార్కింగ్

అల్లాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో కొందరు వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. 60ఫీట్ల రోడ్డుపై కార్లు పార్కింగ్ చేస్తుండడంతో స్కూల్ బస్సులు, నీటి ట్యాంకర్లు, ఇతర పెద్ద వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాయి. కాలనీ ప్రజలు సైతం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు ప్రత్యేక చొరవ చూపి రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



పారిశుధ్య విభాగం సిబ్బందికి సూచనలు చేస్తున్న డీసీ నర్సింహ

## చెత్తను వెనువెంటనే తొలగించాలి: డీసీ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు కాలనీల్లోని చెత్తను తొలగింపజేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని పారిశుధ్య విభాగం ఎస్ఎఫ్ఏలు, జవాన్‌లతో ఆయన వైద్యాధికారి కవితతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. బస్తీలు, కాలనీలలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న కమాండెంట్ రామకృష్ణ

## కొండాపూర్ 8వ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

గచ్చిబౌలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో కమాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సేకరించిన రక్తాన్ని నిమ్స్ హాస్పిటల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, రవిచంద్ర, రహేమాన్, సత్యనారాయణ, పార్థసారధిరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీలో దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్

చందానగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీలో మ్యాన్‌హోల్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు పోటెత్తడంతో నాలాలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మ్యాన్‌హోల్స్ నుంచి పొంగి కాలనీలోకి నీరు వస్తోంది. దీనికి తోడు రోడ్లపై ఇసుక, కంకర పేరుకుపోయాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది వీటిని తొలగించినప్పటికీ మ్యాన్‌హోల్స్‌ను మాత్రం పట్టించుకోలేదు. మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు, సిబ్బంది కాలనీకి వచ్చి పరిశీలించారు తప్ప మరమ్మతులు చేయలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కాలనీవాసులు కోరుతున్నారు.

# గుంతల రోడ్లు.. మురుగు కంపు

- టెలికాంనగర్, రాయదుర్గం, టీఎన్‌జీవో కాలనీలలో అధ్వానంగా రహదారులు
- పొంగిపొర్లుతున్న మురుగు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



టెలికాంనగర్‌లో అధ్వానంగా ఉన్న రహదారి

రాయదుర్గం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయి. టెలికాంనగర్, రాయదుర్గం, టీఎన్‌జీవో కాలనీలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ నీరు, వరద నీరు గుంతల్లోకి చేరి నిల్వ వుండటంతో పరిస్థితి దారుణంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై రాకపోకలు సాగించలేకపోతున్నామని ద్విచక్రవాహనదారులు అంటున్నారు. వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. రోజుల తరబడి నీరు నిల్వవుండటంతో దోమల బెడద ఎక్కువై కంటిమీద కునుకు ఉండటం లేదని స్థానికులు చెబుతున్నారు. మురుగు కంపు, దోమల బెడదతో అనారోగ్యాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



గచ్చిబౌలి టీఎన్‌జీవో కాలనీలో రహదారి దుస్థితి

### గుంతల రోడ్లతో ఇబ్బందులు

చాలా కాలం నుంచి కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగిపొర్లుతోంది. మరోవైపు గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నాం. గుంతల కారణంగా రోడ్లపై రాకపోకలు సాగించలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

- మహేష్, స్థానికుడు



రోడ్డు మరమ్మతులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

## గుంతల రోడ్డుకు మరమ్మతులు

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీ బస్టాప్ వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి సిబ్బందితో దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషయం తెలుసుకుని మరమ్మతులు చేశామన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న కమాండెంట్ రామకృష్ణ

## కొండాపూర్ 8వ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

గచ్చిబౌలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో కమాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సేకరించిన రక్తాన్ని నిమ్స్ హాస్పిటల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, రవిచంద్ర, రహేమాన్, సత్యనారాయణ, పార్థసారధిరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సభ్యులు

## భవానీపురం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చందానగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ భవానీపురం కాలనీ సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం జరిగింది. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా పర్వతారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్, ఉపాధ్యక్షుడిగా రాఘవులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాష్‌రావు, కోశాధికారిగా ఎంబీ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సామ శ్రీనివాస్, సలహాదారులుగా సుందరం, కృష్ణారెడ్డి, రఘునందన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకెళ్తానని ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు.

## రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీలో దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్

చందానగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీలో మ్యాన్‌హోల్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు పోటెత్తడంతో నాలాలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మ్యాన్‌హోల్స్ నుంచి పొంగి కాలనీలోకి నీరు వస్తోంది. వరద తాకిడికి మ్యాన్‌హోల్స్ లోపలివైపు ధ్వంసమయ్యాయి. దీనికి తోడు రోడ్లపై ఇసుక, కంకర పేరుకుపోయాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది వీటిని తొలగించినప్పటికీ మ్యాన్‌హోల్స్‌ను మాత్రం పట్టించుకోలేదు. ధ్వంసమైన మ్యాన్‌హోల్స్‌ను లోపల మరమ్మతులు చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు, సిబ్బంది కాలనీకి వచ్చి పరిశీలించారు తప్ప మరమ్మతులు చేయలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కాలనీవాసులు కోరుతున్నారు.

## కోఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభం




వివరాలు వెల్లడిస్తున్న అనురాధా సెహగల్

గచ్చిబౌలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచస్థాయి డిజిటల్ సేవలు, సొల్యూషన్‌లను అందించే సంస్థ కోఫోర్జ్ లిమిటెడ్ మంగళవారం కొత్తగూడలో అత్యాధునిక కో ఫోర్జ్ పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించింది. ఇది సీఎస్ఆర్ కింద ప్రారంభించిన మూడవ గ్రంథాలయమని సంస్థ చీఫ్ బ్రాండ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ అనురాధా సెహగల్ తెలిపారు. 15,660 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లైబ్రరీలో 15000 కంటే ఎక్కువ పుస్తకాలు ఉంటాయని తెలిపారు. కథా సాహిత్యం, థ్రిల్లర్లు, ప్రయాణం, చిన్నారుల సాహిత్యం, స్వయం సహాయం, మేనేజ్‌మెంట్, ఆధ్యాత్మికత, ఆరోగ్యం, కవిత్వం, ఆత్మకథలు వంటి పలు విభాగాల్లో పుస్తకాలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి అమూల్యమైన వనరులు అని ఆమె అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుధీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశంను మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు చెబుతున్న రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నాయకుడు చిరుమర్తి రాజు

- హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి)

## నేడు కేపీహెచ్‌బీలో హౌసింగ్‌బోర్డు స్థలం వేలం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని టీజీహెచ్‌బీకి చెందిన 726 గజాల కమర్షియల్ స్థలాన్ని బుధవారం వేలం వేయనున్నట్టు హౌసింగ్ బోర్డు వెస్ట్రన్ ఇన్‌చార్జి ఈఈ అంకరాము తెలిపారు. గజం కనీస ధర రూ.1.5లక్షలుగా నిర్ణయించినట్టు చెప్పారు. ఈ స్థలం చైతన్య ఫుడ్ కోర్టు, వెనకాల ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ పార్కు ఉంది. నెక్సస్ మాల్ చౌరస్తాకు అతి సమీపంలో ఉండడంతో గజం ఎంత ధర పలుకుతుందోనని స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆన్‌లైన్‌లో వేలం కావడంతో ఎవరు ఎక్కువ ధరకు బిడ్ వేస్తే వారు దక్కించుకుంటారు. ఇప్పటికే గతంలో వేసిన వేలంలో గజం రూ.2.98లక్షలు పలికిన నేపథ్యంలో ఇది రూ.3లక్షలు క్రాస్ అవుతుందా? లేదా అన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మియాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ధర్మపురి క్షేత్రంలో నాంపల్లి బాబా చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరం కొనసాగుతోంది. ఈ నెల 3న ప్రారంభమైన శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. సేవలు పొందే వారు తప్పకుండా ఆధార్ కార్డు తీసుకురావాలని చెప్పారు.

# ట్రాఫిక్ నియంత్రణకు కృషి: ఎమ్మెల్యే గాంధీ

- ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన




రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులు

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి విస్తరణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డుతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు ఆయన పాదయాత్ర చేశారు. రోడ్డు విస్తరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈలు శ్రావణి, నిఖిల్, విద్యుత్ అధికారులు డీఈ జనప్రియ, ఏడీఈలు ప్రసాద్, శ్యామ్, ఏఈ చైతన్య, ఏటీడీ డిప్యూటీ డైరెక్టర్ శివజ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాల్మీకి జయంతి..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో బోయ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన జయంతిని పర్గత్ దివస్ అని కూడా పిలుస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



హేమంత్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

## గ్రూప్-1 విజేతకు ఎమ్మెల్యే అభినందన

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీఓగా ఉద్యోగం పొందిన మాదాపూర్ మాతృశ్రీనగర్ కాలనీకి చెందిన సీహెచ్ హేమంత్ మంగళవారం ఎమ్మెల్యే గాంధీని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సత్కరించారు. నిజాయతీగా పనిచేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హేమంత్ తండ్రి కోటేశ్వరరావు, కావూరి అనిల్‌కుమార్, సైదేశ్వర్‌రావు, వాసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్ప దేవాలయంలో మంగళవారం పత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం అనంతరం దీక్షదారులకు మాలలు వేశారు. మధ్యాహ్నం స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం భక్తమండలి బృందంచే ఆలపించిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో ప్రసాద్‌గురుస్వామి, అర్చకులు కమలాకర్‌శర్మ, అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వీరన్న



బండ్లగూడ జాగీర్, కాళీమందిర్ మార్గంలో ఆక్రమణలను తొలగిస్తున్న పోలీసులు

# ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ ఫోకస్

హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో ఫుట్‌పాత్ ఆక్రమణలను మంగళవారం తొలగించారు. ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వీరన్న ఆధ్వర్యంలో నిజాంపేట్ నుంచి బాచుపల్లికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలతో పాదచారులు ఇబ్బందులు పడటంతో పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని డీసీపీ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆక్రమణలు తొలగించామని, మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

### మియాపూర్, నార్సింగి ప్రాంతాల్లో..

హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతున్న ప్రాంతాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మంగళవారం మియాపూర్, నార్సింగ్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని ప్రధాన రహదారుల వెంబడి రోడ్ల మీద, ఫుట్‌పాత్‌లపై నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన షాపులను, తోపుడు బండ్లను తొలగించారు. నిజాంపేట హనుమాన్ ఆలయం నుంచి నిజాంపేట ఎక్స్ రోడ్డు వరకు ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్ సాఫీగా వెళ్లేలా చేశారు. అలాగే నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్‌సిటీ బండ్లగూడ జాగీర్, కాళీమందిర్ ప్రాంతంలోనూ ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించారు. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు ఫుట్‌పాత్‌లపై పాదాచారులు నడవలేని పరిస్థితులు ఉండడంతో ఈ ఆక్రమణలను తొలగించామని మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కొంతం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.



పారిశుధ్య విభాగం సిబ్బందికి సూచనలు చేస్తున్న డీసీ నర్సింహ

## పరిసరాలను శుభ్రం చేయించాలి: డీసీ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు కాలనీల్లోని చెత్తను తొలగింపజేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని పారిశుధ్య విభాగం ఎస్ఎఫ్ఏలు, జవాన్‌లతో ఆయన వైద్యాధికారి కవితతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. బస్తీలు, కాలనీలలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



క్రిస్టియన్ శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

## శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. మంగళవారం డివిజన్‌లోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికలను పరిశీలించారు. శ్మశానవాటికల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓల్డుబోయినపల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రమేశ్, మేనేజర్ శివజ్యోతి, సూపర్‌వైజర్ గణేశ్, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, సుధాకర్, డా.సుధాకర్, క్రైస్తవ పెద్దలు జీవరత్నం, కవిత, జాన్‌విక్టర్, కరుణాకర్, అనిల్‌కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నేతలకు సూచించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ నేతలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని, రేవంత్‌రెడ్డి పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలను, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పార్టీ నేతలకు సూచించారు. నగరంలో చిన్న వర్షం పడిన రోడ్లపై వరద ఏరులై పారుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు తప్పా రెండేళ్లలో ఎక్కడ నూతన రోడ్డు వేయలేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ బలపరిచిన మాగంటి సునీతను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్‌నగర్ అభివృద్ధికి కృషి

- బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్



హనుమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హనుమాన్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ అన్నారు. జలమండలి మేనేజర్ యాదగిరి, స్ట్రీట్ లైట్స్ విభాగం డీఈ స్వప్నతో కలిసి మంగళవారం ఆయన హనుమాన్‌నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, ఓల్డుబోయినపల్లి డివిజన్ హనుమాన్‌నగర్‌లోని సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారమయ్యేలా చూస్తానని బస్తీ వాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి, బస్తీ వాసులు రాజు, మల్లేష్, శ్రీధర్, శిరీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు అంటూనే.. వారి కుటుంబ సభ్యులపై చార్జీల భారం మోపడం తగదన్నారు. బస్సు ప్రయాణికులు, పేదలను కలుపుకొని బీఆర్ఎస్ తరపున ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పటికే గౌలిగూడ బస్టాండ్‌ను ప్రైవేట్‌కు ఇచ్చిందని, ఇతర బస్టాండ్‌లను ప్రైవేట్‌కు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆర్టీసీని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ వినూత్న కార్యక్రమాలు చేపట్టనుందని, అందులో భాగంగానే ఈ నెల 9న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ముఖ్య నేతలు బస్సు ప్రయాణంతో బస్ భవన్‌కు చేరుకొని ఆర్టీసీ ఎండీకి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.



పారిశుధ్య విభాగం సిబ్బందికి సూచనలు చేస్తున్న డీసీ నర్సింహా

## పరిసరాలను పరిశుభ్రం చేయించాలి: డీసీ

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు కాలనీల్లోని చెత్తను తొలగింపజేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని పారిశుధ్య విభాగం ఎస్ఎఫ్ఏలు, జవాన్‌లతో ఆయన వైద్యాధికారి కవితతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. బస్తీలు, కాలనీలలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జగద్గిరినగర్‌లో పర్యటిస్తున్న శేఖర్‌యాదవ్, అధికారులు

## బస్తీల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**జీడిమెట్ల, అక్టోబరు 7 (ఆంధ్ర జ్యోతి):** బస్తీల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని జగద్గిరినగర్‌లో స్థానిక విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్‌లైన్లను పరిశీలించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆయన విద్యుత్ అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈ జాన్‌రాజు, ఏడీఈ శ్రీకాంత్, ఏఈ రాధాకృష్ణ, నాయకులు ముత్యాలు, నాగరాజు, రవి, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు కృషి: ఎమ్మెల్యే గాంధీ

- ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

**హైదర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):** ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మబండ ప్రధాన రహదారి విస్తరణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డుతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు ఆయన పాదయాత్ర చేశారు. రోడ్డు విస్తరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈలు శ్రావణి, నిఖిల్, విద్యుత్ అధికారులు డీఈ జనప్రియ, ఏడీఈలు ప్రసాద్, శ్యామ్, ఏఈ చైతన్య, ఏడీడీ డిప్యూటీ డైరెక్టర్ శివజ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి: డీసీపీ

**నిజాంపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) :** పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడి, వారి వివరాలను తీసుకొని నిర్ణీత సమయంలోగా సమస్యను పరిష్కరించాలని బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణంలో ప్రభుత్వ ఆస్తులు, నేరస్తులు, స్టేషన్ రికార్డులు, వివిధ కేసులకు సంబంధించిన ఫైళ్లను తెప్పించుకొని పరిశీలించారు. అనంతరం ఆయన అక్కడికి వచ్చిన కొందరు పిటీషనర్లతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే, కుటుంబ కౌన్సిలింగ్ సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బందిని పిలిపించుకొని కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారి సంక్షేమం, జీతభత్యాలపై కూడా సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులపై వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడి, వారి వివరాలను తెలుసుకొని నిర్ణీత సమయంలోగా సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, బాచుపల్లి సీఐ సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



బాచుపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ సురేష్‌కుమార్

## 118 మద్యం షాపులు.. దరఖాస్తులు 54

- బాలానగర్‌లో 10, కుత్బుల్లాపూర్‌లో 16, మేడ్చల్‌లో 28
- దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 18

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మద్యం షాపుల లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్‌కే ఫయాజ్ ఉద్దీన్, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ, బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2620 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపును ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సూచనలు మేరకు జిల్లా యూనిట్‌లో మొత్తం 118 మద్యం షాపులు ఉండగా, ఇప్పటి వరకూ 54 దరఖాస్తులు వచ్చాయన్నారు.వీటిలో బాలానగర్ పరిధిలో 10, కుత్బుల్లాపూర్ పరిధిలో 16, మేడ్చల్ పరిధిలో 28 దరఖాస్తులు అందాయన్నారు. గత నెల 26 నుంచి పీర్జాదీగూడలోని శ్రీపల్లవి కన్వెన్షన్ సెంటర్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా, ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 8712658727 లో సంప్రదించాలని జిల్లా ప్రొహిబిషన్ అధికారి ఫయాజ్‌ఉద్దీన్ సూచించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. - (దుండిగల్-ఆంధ్రజ్యోతి)



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్. - **కుత్బుల్లాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):**

## మురుగు సమస్యను పరిష్కరించండి

**గాజులరామారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):** :గాజులరామారం డివిజన్ మహాదేవపురంలోని మన ఆస్పత్రి సమీపంలో వారం రోజులుగా మ్యాన్‌హోల్ పొంగి రోడ్డంతా మురుగు నీరు పారుతూ దుర్వాసన వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సా గించే వారు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## బస్టాప్‌లో వ్యక్తి మృతదేహం స్వాధీనం



**జీడిమెట్ల, అక్టోబరు 7 (ఆంధ్ర జ్యోతి):** కుత్బుల్లాపూర్ బస్టాప్‌లో పడి ఉన్న ఓ వ్యక్తి మృతదేహాన్ని జీడిమెట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం సుమారు 50 ఏళ్ల వయస్సు గల వ్యక్తి కుత్బుల్లాపూర్ బస్టాప్‌లో చనిపోయి ఉండగా స్థానికులు గమనించి జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు.ఎస్‌ఐ నాయుడు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. కాగా,మృ తు డు ఇదే ప్రాంతంలో భిక్షాటన చేసేవాడని స్థానికులు పేర్కొన్నారు.

## ఏసీలో పేలుడు ..మహిళకు స్వల్ప గాయాలు

**నిజాంపేట అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసీ ఇన్‌డోర్ యూనిట్ పేలిపోయింది. పొగతో పాటు మంటలు ఎగసిపడి ఇంట్లోని వస్తువులు కాలిపోగా, ప్రమాదంలో ఒక మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు.. సాయిఅనురాగ్ కాలనీలోని ఎస్ఆర్‌కే ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉండే జ్యోతి అనే గృహిణి సోమవారం రాత్రి చీరల నుంచి వచ్చి తన ఫ్లాట్‌లో నిద్రపోయింది. ఉదయం లేచి స్టౌ వెలిగించగా, అదే సమయంలో ఏసీ ఇన్‌డోర్ యూనిట్ ఒక్కసారిగా పేలియింది. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న హైడ్రా టీమ్ 49 మేనేజర్ అశోక్ , సిబ్బంది, కూకట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం సీఐ జగన్మోహన్, వారి సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. అయితే, వారు వచ్చేలోపే ఇంట్లోని సామగ్రి అంతా కాలిపోయింది. ప్రస్తుతం జ్యోతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.



ఏసీ పేలి ఫ్లాట్‌లో ఎగిసిపడుతున్న మంటలు

## మద్యం మత్తులో భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 7 (ఆంధ్ర జ్యోతి) :** మద్యం మత్తులో భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం... ఏపీలోని పల్నాడు జిల్లా, పూలపల్లి దర్గీ గ్రామానికి చెందిన దేవవరపు శ్రీనివాస్ (38) ఇటీవల మేడ్చల్ జిల్లాలోని మైసమ్మగూడకు వచ్చి కేఎస్ బాలుర వసతి గృహం పేరుతో హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 6వ తేదీ సాయంత్రం మద్యం మత్తులో ఉన్న అతను విద్యార్థులకు హాస్టల్ మొదటి అంతస్తులోని రూమ్‌లను చూపిస్తూ కాలు జారి లిఫ్ట్ గుంతలో పడి పోయాడు. గాయపడ్డ అతడిని కుటుంబ సభ్యులు దగ్గరలో ఉన్న ప్రైవేట్ ఆస్పతికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్ పై నుంచి పడి ఇద్దరికి తీవ్రగాయాలు

**జీడిమెట్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):** మద్యం మత్తులో బైక్ వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలకు గురయ్యారు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. సాయిబాబానగర్ పాండుబస్తీకి చెందిన సుశాంత్(26), ఎస్ఆర్ నాయక్ నగర్ జన ప్రియలో నివాసముంటున్న బినయ్(27) మంగళవారం ఉదయం 6.30 గంటలకు బైక్‌పై వెళ్తూ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం ఉదయం ప్రమాదానికి గురయ్యారు. వీరిని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.